జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

## నల్లగొండ

సూర్యాపేట - యాదాద్రి భువనగిరి

ఆదివారం 2 నవంబర్ 2025 పేజీలు : 14





2 లో..



### ధాన్యం తూకంలో మోసాలు అరికట్టాలి




### తుఫాన్ ధాటికి వెన్ను విరిగిన రైతుకు ప్రభుత్వం దన్నుగా నిలవాలి

ఎకరాకు 50 వేల పరిహారం చెల్లించాలి

ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం డిమాండ్

2 లో..

## పట్టణంలో స్పెషల్ డ్రైవ్‌తో

# సుందరీకరణకు శ్రీకారం

ఇకపై నెలలో రెండు శనివారాలు స్పెషల్ డ్రైవ్ కొనసాగుతుంది

- కమిషనర్ జి. శ్రీనివాస్




**మిర్యాలగూడ, నవంబర్ 01,( ప్రజాజ్యోతి ):**

స్పెషల్ డ్రైవ్ తో పట్టణ సుందరీకరణకు శనివారం శ్రీకారం చుట్టారు మున్సిపల్ అధికారులు సిబ్బంది. ఇకపై ప్రతి నెలలో రెండు శనివారాలు స్పెషల్ డ్రైవ్ కొనసాగుతుందని మున్సిపల్ కమిషనర్ జి శ్రీనివాస్ తెలిపారు. స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, మున్సిపాలిటీ ప్రత్యేక అధికారి సబ్ కలెక్టర్ నారాయణ అమిత్ ల ఆదేశాల మేరకు స్పెషల్ డ్రైవ్ ప్రోగ్రామ్ నిర్వహిస్తున్నామని మొదటి రోజు పట్టణంలోని వై జంక్షన్, కృష్ణపట్నం రెస్టారెంట్ నుండి మున్సిపల్ ఆఫీస్ రోడ్డు వరకు, హనుమాన్ పేటలోని ఫ్లైఓవర్ వద్ద పారిశుద్ధ్య కార్యక్రమాన్ని చేపట్టారు. రోడ్డు మధ్యలోని పిచ్చి మొక్కలను తొలగించి శుభ్రం చేశారు, డ్రైనేజీలను శుభ్రం చేశారు. నార్కట్పల్లి అద్దంకి ప్రధాన రహదారి వెంట, 25వ వార్డులో రోడ్లపై గుంతలను పూడ్చి, చెత్తాచెదారాన్ని తొలగించి వేశారు. ఇటీవల వర్షానికి గుంతలు పడ్డ ఫ్లైఓవర్ వద్ద రహదారులను సిమెంట్ మిక్సర్ తో పూడ్చివేసి వాహనదారులకు ఇబ్బంది లేకుండా చేశారు. ఇకనుండి ప్రతి నెలలో రెండు శనివారాలపాటు స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. ఏ వార్డులో ...మిగతా 2లో

### గ్రూప్ -1 విజేతఅయిన లిటిల్

## ఫ్లవర్ పూర్వ విద్యార్థిని సత్యవేద

### అభినందించిన అధ్యాపక బృందం

2




## సోమయాజుల కందాల సోయగాలు

# పుస్తకావిష్కరణ

**హుజూర్ నగర్, నవంబర్ 01 (ప్రజా జ్యోతి)**

ప్రముఖ కవి శ్రీరామ కవచం వెంకటేశ్వర్లు రచించిన సోమయాజుల కందాల సోయగాలు అనే పుస్తకాన్ని రిటైర్డ్ లెక్చరర్ మంత్రి ప్రగడ భరతారావు రావు ఆవిష్కరించారు. శనివారం హుజూర్నగర్ మండలం లింగగిరి గ్రామంలోని మంత్రిప్రగడ శ్రీనివాసరావు ఇంటి ఆవరణలో మంత్రి ప్రగడ భరతారావు రావు అధ్యక్షతన సభా కార్యక్రమం జరిగింది. విశ్రాంత లెక్చరర్ సుందర రామయ్య పుస్తకాన్ని పరిచయం చేశారు. మహాభారతంలో మహాకవి తిక్కన్న రాసిన కందపద్యాలలోని గొప్పతనాన్ని రేఖా మాత్రంగా వివరించడం బాగుందన్నారు. రిటైర్డ్ లెక్చరర్ శ్రీనివాసరావు మాట్లాడుతూ తన తండ్రి రాసిన పద్యాలను ఈ సందర్భంగా ప్రస్తావించారు. రచయిత పుప్పాల కృష్ణమూర్తి మాట్లాడుతూ గ్రామం ఆదినుండి కళా సాహిత్య రంగాలతో విలసిల్లిందన్నారు. హనుమంతరావు కళా పోషకులుగా ఉన్నారన్నారు. ఈ సభలో పుప్పాల మట్టయ్య, ఎం. ఏ. గఫ్ఫార్, కాసార్ల వెంకటేశ్వర్లు గ్రామంలోని కళాసాహిత్య లను గురించి మాట్లాడారు. గ్రామ ప్రాశస్త్యాన్ని తెలియజేస్తూ నూకపంగ వెంకయ్య గీతాన్ని ఆలపించారు. ఈ సందర్భంగా రచయితను పలువురు శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో మంత్రి ప్రగడ శ్రీకాంత్, హనుమంతరావు, రాఘవరావు, మధుమతి, అనుపమ, ఉమామహేశ్వరి తో పాటు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.



# తుఫాన్ ధాటికి వెన్ను విరిగిన రైతు కు ప్రభుత్వం దన్నుగా నిలవాలి

**ఎకరాకు 50 వేల పరిహారం చెల్లించాలి**

**- ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం డిమాండ్**

**మిర్యాలగూడ,నవంబర్ 01,( ప్రజాజ్యోతి ):**

మొంధా తుఫాన్ వల్ల రైతుల నడ్డి విరిగిందని చేతికొచ్చే దశలో ఉన్న పంటలు నేలమట్టమయ్యాయని. దీంతో పెట్టిన పెట్టుబడులు వెళ్లే పరిస్థితి లేక అల్లాడుతున్న రైతులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అండగా నిలవాలని,ఎకరాకు 50 వేల పరిహారం చెల్లించేందుకు చర్యలు చేపట్టాలని ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం డిమాండ్ చేశారు. శనివారం మిర్యాలగూడ లోని పార్టీ కార్యాలయం లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ వరంగల్. ఖమ్మం,నల్లగొండ ఉమ్మడి జిల్లాలలో తుఫాన్ ధాటికి పంటలు నేలమట్టమయ్యాయని,వ్యవసాయా నికి పెట్టిన పెట్టుబడులు వెళ్లే పరిస్థితి లేదన్నారు. ప్రభుత్వం ఎకరానికి పదివేల పరిహారం చెల్లిస్తాం అనడం భావ్యం కాదన్నారు. వరి సాగుకు 30 వేల రూపాయలు పెట్టుబడులు కాగా, పత్తికి 70వేల పెట్టుబడి రైతులు ఖర్చు చేశారన్నారు. దెబ్బతిన్న పంటలను క్షేత్రస్థాయిలో అధికారులు పరిశీలన చేసి పరిహారం అందించాలన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు జాతీయ విపత్తుగా పరిగణించి ఎకరాకు 50 వేల పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. వ్యవసాయం చేసే స్థితిలో రైతులు లేరని ఆవేదన వ్యక్తం చేశారు. పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయకపోవడం వల్ల రైతులు ఇబ్బందులకు గురి అవుతున్నారు. ఉన్న పత్తి కొనుగోలు కేంద్రాలలో 8 నుంచి 12 శాతం వరకు తేమ శాతం ఉంటేనే మేలురకంగా గుర్తించి గిట్టుబాటు ధర అందజేయడం జరుగుతుందని ప్రస్తుత పరిస్థితుల్లో అది సాధ్యం అయ్యేట్లు లేదన్నారు. ఇండ్లు కూలిపోయిన వారికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలన్నారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బంటు వెంకటేశ్వర్లు, రైతు సంఘం నాయకుడు జి. రామచంద్ర, బిల్లా కనకయ్య, మహమ్మద్ సయ్యద్, అంజనపల్లి రామలింగం, జిల్లా యాదగిరి, పోలేపల్లి ఉదయ్ కుమార్, ధీరావత్ లింగా నాయక్, ఎర్రబోతు పద్మ, దాసర్ల దుర్గమ్మ, ధనావత్ శాంతి, ఎస్కే షమీం, కోటయ్య, వెంకట్ రెడ్డి రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం తూకంలో మోసాలు అరికట్టాలి

**బస్తా 41 కిలోలకు పైగా తూకం వేస్తున్నారు**

**ఎక్కువ తూకం వేస్తూ రైతులకు నష్టం చేస్తున్నారు**

**కొనుగోలు కేంద్రం వద్ద సిపిఐ నాయకుల ధర్నా**

**నిర్వాహకులపై ఆగ్రహించిన వ్యవసాయ అధికారిని వర్షిత**

**సంస్థాన్ నారాయణపురం,**

నవంబర్ 01, (ప్రజాజ్యోతి) : ధాన్యం అధికంగా తూకం వేస్తూ రైతులకు నష్టం కలిగిస్తున్నారని సిపిఐ పార్టీ నాయకులు ఆరోపించారు. ధాన్యం 20 శాతం తేమ ఉన్న కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలోని ధాన్యం కొనుగోలు కేంద్రంలో శనివారం సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. సింగిల్ విండో ఆధ్వర్యంలో ఇక్కడ ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్వహిస్తున్నారు. తూకం వేసిన బస్తాలను సిపిఐ నాయకులు మళ్ళీ తూకం వేసి 41 కిలోల పైగా బస్తాలో ధాన్యం ఉన్నట్లుగా గుర్తించారు. అధిక తూకం వేయడాన్ని నిరసిస్తూ ధర్నా చేపట్టారు. కొనుగోలు కేంద్రం నిర్వాహకులపై చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ విషయాన్ని మండల వ్యవసాయ అధికారిని వర్షిత కు సమాచారం అందించారు. వ్యవసాయ అధికారిని వచ్చి తూకాల్లో ఎక్కువగా ధాన్యం ఉన్నట్లుగా గుర్తించి నిర్వాహకులను నిలదీశారు. ప్రతి బస్తా 40 కిలోల 600 గ్రాములు మాత్రమే ఉండాలని, అధికంగా తూకం



వేసిన ధాన్యాన్ని రైతులకు తిరిగి ఇవ్వాలని సూచించారు. జిల్లా అధికారులకు వివరించి 20 శాతం లోపు తేమ ఉన్న ధాన్యాన్ని కొనుగోలు చేసే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు బచ్చనగోని గాలయ్య, మండల కార్యదర్శి దుబ్బాక భాస్కర్, జిల్లా సమితి సభ్యులు చిలువేరు అంజయ్య, కలకొండ సంజీవ, రైతు సంఘం నాయకులు తోకల రామ్ రెడ్డి, నల్లవెల్లి ముత్యాలు, పల్లె మల్లారెడ్డి, ముత్యాల అంజయ్య, వీరమల్ల యాదయ్య, సుర్వి నరసింహ, మంచాల జంగయ్య, పందుల యాదగిరి, పల్లె రాములు, పల్లె గోపాల్ రెడ్డి, పబ్బు మారయ్య, చిలువేరు రమేష్ పాల్గొన్నారు.

# ఈ నెల 3 నుంచి ప్రైవేట్ ఉన్నత విద్యాసంస్థల నిరవధిక బంద్

**పెండింగ్ ఫీజు బకాయిలను వెంటనే విడుదల చేయాలి**

**సూర్యాపేట జిల్లా ప్రతినిధి నవంబర్ 01(ప్రజాజ్యోతి)**

:ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్షిప్ విడుదలలో జాప్యాన్ని నిరసిస్తూ ప్రైవేట్ డిగ్రీ, పీజీ కళాశాలలతో పాటు అన్ని ఉన్నత విద్యా సంస్థల యాజమాన్యాలు ఈ నెల 3వ తేదీ నుంచి నిరవధిక బంద్ చేపట్టనున్నట్లు మహాత్మా గాంధీ యూనివర్సిటీ పరిధిలోని ప్రైవేట్ డిగ్రీ అండ్ పీజీ కళాశాల మేనేజ్మెంట్ అసోసియేషన్ అధ్యక్షులు తీకుళ్ళ శ్రీనివాసరెడ్డి, ప్రధాన కార్యదర్శి సిహెచ్.సత్యం గౌడ్ తెలిపారు.శనివారం ఆ సంఘం ఆధ్వర్యంలో మహాత్మాగాంధీ యూనివర్సిటీ రిజిస్ట్రార్ కు బంద్ కు సంబంధించిన సమ్మె నోటీసును అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యూనివర్సిటీ పరిధిలోని అన్ని ప్రైవేట్ డిగ్రీ, పీజీ,బీఈడీ, పాలిటెక్నిక్, ఇంజనీరింగ్ కళాశాలతో పాటు అన్ని ఉన్నత విద్యాసంస్థల యాజమాన్యాలు బంద్ పాటించనున్నట్లు తెలిపారు.ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ప్రభుత్వం విడుదల చేయకపోవడంతో తాము కాలేజీలు నడిపే పరిస్థితుల్లో లేమని అన్నారు.



# గ్రూప్ -1 విజేతఅయిన లిటిల్ ఫ్లవర్ పూర్వ విద్యార్థిని సత్యవేద

**అభినందించిన అధ్యాపక బృందం**

**మిర్యాలగూడ, నవంబర్ 01,( ప్రజాజ్యోతి ):**

ఇటీవల తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన టి ఎస్ పి ఎస్సీ గ్రూప్-1 ఫలితాలలో స్థానిక హౌసింగ్ బోర్డు లోని లిటిల్ ఫ్లవర్ హైస్కూలు కు చెందిన పూర్వ విద్యార్థిని కొండిపర్తి సత్య వేద కు రాష్ట్ర స్థాయిలో 269 వ ర్యాంక్ సాధించి, వనపర్తి జిల్లా అసిస్టెంట్ అడిట్ ఆఫీసర్ గా నియమితులయ్యారు. ఈ సందర్భంగా శనివారం స్కూల్ ఆవరణ లో అభినందన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి మిర్యాలగూడ స్థానిక ఎంఇఓ లావురి బాలు నాయక్, టౌన్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ నూకల వేణుగోపాల్ రెడ్డి లు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమెను శాలువా తో సత్కరించి, మేమెంటో అందజేశారు. పిల్లలు చిన్నతనం నుండే ఒక లక్ష్యం తో చదివితే, తప్పకుండా విజయం సాధిస్తారని ఎంఇఓ బాలు అన్నారు.పాఠశాల ప్రిన్సిపాల్ కె.కె. జయరాజన్ మాట్లాడుతూ పాఠశాల లో సత్యవేద నర్సరీ నుండి టెన్త్ వరకు చదివిందని,చదువులో చాలా చురుకుగా ఉండేదని,ఏ విషయాన్ని అయినా బాగా అవగతం చేసుకునేదన్నారు. చిన్న తనం నుండి పట్టువద లకుండా అన్ని సబ్జెక్ట్ లలో బాగా చదివి, తరగతి లో, స్కూలు లో తన తోటి విద్యార్థులకు ఒక ఆదర్శంగా, ప్రేరణ గా ఉండేది. మంచి క్రమ శిక్షణ తో అందరి టీచర్స్ తో మెలిగేదన్నారు. జీవితం లో ఉన్నత స్థాయి ను అందుకోవాలంటే తపన చిన్న తనం నుండి ఆమెలో కనిపెట్టి, ఆ దిశగా ఆమెను తరచూ ప్రోత్సహిస్తుండే బోధనా సిబ్బందిని అభినందించారు.సివిల్ సర్వీస్ లో విజయం సాధించాలని తన ప్రయత్నం ను కొనసాగిస్తుందని ఆశిస్తున్నాం అని చెప్పారు. ట్రస్మ అధ్యక్షుడు శ్రీపతి శ్రీనివాస్ మాట్లాడుతూ లిటిల్ ఫ్లవర్ విద్యార్థుల అన్ని రంగాలలో రాణిస్తున్నారని, దానికి అనుగుణంగా యాజమాన్యం మరియు ఫ్యాకల్టీ కూడా పలు ప్రణాళికలతో విద్యార్థులను తీర్చి దిద్దుతున్నారని ఇందుకు తనకు చాలా సంతోషంగా ఉందని అన్నారు. కాంగ్రెస్ టౌన్ ప్రెసిడెంట్ వేణు గోపాల్ రెడ్డిమాట్లాడుతూ ఇంతటి ఘన విజయాన్ని సాధించి మిర్యాలగూడ పట్టణానికి, స్కూలుకు, తల్లి దండ్రులకు మంచి పేరు తెచ్చినందుకు ఆమెను మనసారా అభినందిస్తూ,ప్రస్తుతం చదువుతున్న విద్యార్థులు కూడా ఆమెను ఆదర్శంగా తీసుకోవాలన్నారు. సత్య వేద ప్రసంగిస్తూ తనకు చిన్నతరగతుల నుండి స్కూలు లో మంచి సహకారం అందిందని, ప్రిన్సిపాల్ ,ఇతర టీచింగ్ సిబ్బంది కూడా తనను ఎంతగానో ప్రోత్సహించే వారని, అందువల్లే తాను గ్రూప్ వన్ విజేత అయ్యానని అన్నారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కె. కె.జిన్సీ జయరాజన్, హెడ్ మాస్టర్ సుజయ్ కుమార్, ఐ. ఐ. టీ. హెడ్ ఎరగాని ప్రసాద్ టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# పట్టణంలో స్పెషల్ డ్రైవ్‌తో సుందరీకరణకు శ్రీకారం

(మొదటి పేజీ తరువాయి)

సమస్యలున్న మున్సిపల్ అధికారులకు సమాచారం అందించాలని ప్రజల ఇబ్బందులను తొలగించేందుకు ఆయా కాలనీలలో స్పెషల్ డ్రైవ్ ప్రోగ్రామ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఇంజనీర్లు, సానిటరీ ఇన్స్పెక్టర్లు, రెవెన్యూ ఆఫీసర్స్, టౌన్ ప్లానింగ్ అధికారి, సిబ్బంది పాల్గొన్నారు.



# రాష్ట్ర ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి జన్మదిన వేడుకలు



రామన్నపేట,నవంబర్ 1 ప్రజా జ్యోతి

ఎస్సీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, నకిరేకల్ నియోజకవర్గ బిజెపి పార్టీ ఇంచార్జ్ నకిరేకంటి మొగులయ్య(52)వ జన్మదిన వేడుకలు పట్టణ కేంద్రంలోని సుభాష్ సెంటర్ వద్ద మండల అధ్యక్షులు బండ మధుకర్ రెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మండల వెంకన్న, జిల్లా కార్యదర్శి తాటిపాముల శివకృష్ణ, జిల్లా కార్యవర్గ సభ్యులు దావునూరి వెంకటేష్, మండల ప్రధాన కార్యదర్శులు జంగిలి సత్యనారాయణ, బెజ్జంకి శివకుమార్, మండల ఉపాధ్యక్షులు బట్టే రమేష్ మండల కార్యదర్శులు గన్నెబోయిన మధు, బాత్క నరేష్, రేపాక లింగస్వామి, తదితరులు పాల్గొన్నారు.

# అడ్వకేట్ ప్రదీప్ కుమార్ జన్మదిన వేడుకలు.....



మోతె నవంబర్ 01( ప్రజా జ్యోతి ):

ప్రముఖ సీనియర్ అడ్వకేట్, సేవా దృక్పథం గల నాయకుడు పొదిళ్ల ప్రదీప్ కుమార్ జన్మదిన వేడుకలను శనివారం మండల పరిధిలోని రాఘవాపురం ఎక్స్ రోడ్ లో ఘనంగా నిర్వహించారు. గతంలో పేదలపట్ల, అభాగ్యుల పట్ల అండగా నిలిచి సహాయం చేసిన ప్రదీప్ కుమార్ సేవలకు కృతజ్ఞతగా స్థానిక యువకులు, అభిమానం కలిగిన ప్రజలు ఏకమై వేడుకలు జరిపారు. కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ %-% "ప్రదీప్ కుమార్ గారు ప్రజల మనసుల్లో స్థానం సంపాదించుకున్న నిజమైన సేవాధారి" అని అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో నాయకులు, అభిమానులు, స్థానిక ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## రిషికేష్ కుటుంబాన్ని పరామర్శించిన సైదులు

నార్కట్ పల్లి, నవంబర్ 1 ( ప్రజా జ్యోతి ):

పట్టణానికి చెందిన దుర్గం రిషికేష్ కొన్ని రోజుల క్రితం ప్రమాదవశాత్తు రోడ్డు ప్రమాదానికి గురై శుక్రవారం నాడు ఎల్బీనగర్ కామినేని ఆసుపత్రిలో మరణించగా శుక్రవారం వారి నివాసంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జాల మంజుల సైదులు యాదవ్ వారి పార్థివదేహానికి పూలమాలేసి నివాళులర్పించారు. అంతకుముందు తోటి విద్యార్థులు అమ్మనబోలు రోడ్డు నుంచి మునుగోడు రోడ్డు వరకు భారీ ర్యాలీ చేసినారు.ఈ కార్యక్రమంలో బిజెపి మండల పార్టీ అధ్యక్షుడు మేడిపోయిన శ్రీనివాస్ యాదవ్, మట్టిపెల్లి శ్రీనివాస్ యాదవ్, నర్సిరెడ్డి, గల్లి మల్లేష్ పాల్గొన్నారు



# అంగన్వాడీలలో మౌలిక వసతులు కరువు

## – ప్రగతిశీల యువజన సంఘం

భూదాన్ పోచంపల్లి, నవంబర్ 01 (ప్రజాజ్యోతి)

అంగన్వాడీ కేంద్రలలో చిన్నారులకు కనీసం కుర్చీలు, ఫ్యాన్లు, లైటింగ్ మౌళిక వసతులు కరువయ్యాయని ప్రగతిశీల యువజన సంఘం జిల్లా కోశాధికారి పగడాల శివ ఆవేదన వ్యక్తం చేశారు. భూధాన్ పోచంపల్లి పట్టణ కేంద్రంలోని 12వ వార్డులో భావన రుషిపేట కాలనీలోని అంగన్వాడి కేంద్రంలో ప్రగతిశీల యువజన సంఘం ఆధ్వర్యంలో సర్వే నిర్వహించి అనంతరం శివ మాట్లాడుతూ చిన్నారి విద్యార్థులకు పుట్టినిల్లు అంగన్వాడి కేంద్రాలు అని అందులో పౌష్టికరమైన ఆహారం అందించాలని అన్నారు. అంగన్వాడి టీచర్లు అనేక సంవత్సరాల నుండి పనిచేస్తున్నప్పటికీ చాలి చాలని వేతనాలతో కుటుంబం పోషణ గడవడం భారంగా మారిందని అన్నారు. ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల సమస్యలు



వెంటనే పరిష్కరించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పోచంపల్లి మండల నాయకులు పోతగల నరసింహ, గోరుగంటి ముత్యాలు, అంగన్వాడి టీచర్ ఉమారాణి తదితరులు పాల్గొన్నారు.

# నడిగూడెంలో 11వ జోనల్ స్పోర్ట్స్ మీట్..

నడిగూడెం, నవంబర్01, ప్రజా జ్యోతి:

స్థానిక సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల, కళాశాలలో 11వ జోనల్ స్పోర్ట్స్ మీట్ ఈ నెల 6 నుండి 8 వరకు జరగనున్నాయని జోనల్ అధికారి అరుణ కుమారి తెలిపారు. శనివారం నడిగూడెం మండల కేంద్రంలోని జోనల్ స్పోర్ట్స్ మీట్ నిర్వహిస్తున్న సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో ఏర్పాట్లను పరిశీలించిన అనంతరం ఆమె మాట్లాడుతూ నల్లగొండ,సూర్యాపేట జిల్లాల నుండి 9 పాఠశాలలకు చెందిన 765 మంది విద్యార్థులు స్పోర్ట్స్ మీట్ లో పాల్గొంటున్నట్లు తెలిపారు.నడిగూడెం, మఠంపల్లి, నిడమనూరు, కొండమల్లేపల్లి, నకిరేకల్,జీవి గూడెం, డిండి,కట్టంగూర్, సూర్యాపేట పాఠశాలలకు చెందిన విద్యార్థులు పాల్గొంటారని తెలిపారు.స్థానిక గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్, ఫిజికల్ డైరెక్టర్లు,పీఈటీలతో ఏర్పాటు చేసిన సమావేశంలో పలు సూచనలు చేశారు. స్పోర్ట్స్ మీట్ సందర్భంగా ఏర్పాటు చేసిన కమిటీల సభ్యులు తమ విధులను సమర్థవంతంగా నిర్వహించి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. కేటాయించిన బాధ్యతలను పాటిస్తూ వచ్చిన విద్యార్థులకు, ఉపాధ్యాయులకు ఇబ్బందులు కలగకుండా చూడాలన్నారు.ఈ నెల 5 సాయంత్రం వరకు ఆయా పాఠశాలల విద్యార్థులు క్రీడల్లో పాల్గొనేందుకు నడిగూడెం చేరుకుంటారని తెలిపారు. విద్యార్థులకు తగిన సౌకర్యాలను కల్పించాలని సూచించారు. జోనల్ స్థాయిలో ప్రతిభ



కనబరిచిన విద్యార్థులను రాష్ట్రస్థాయికి ఎంపిక చేస్తారని పిడి, పీఈటీలు క్రీడల నిర్వహణలో నియమ , నిబంధనలు పాటిస్తూ ఎలాంటి సమస్యలు ఉత్పన్నం కాకుండా క్రీడలను నిర్వహించాలన్నారు. వాలీబాల్, ఖోఖో, కబడ్డీ,టెన్నికాయిట్, రింగ్ బాల్,రన్నింగ్, లాంగ్ జంప్,హై జంప్ తదితర క్రీడలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఆట స్థలాన్ని శుభ్రం చేసి వెంటనే కోర్టులను వేయాలన్నారు.క్రీడల నిర్వహణకు సంబంధించి, ఏర్పాట్లకు సంబంధించి పలు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో డిసిఒలు సిహెచ్ పద్మ,,శోభ రాణి,నడిగూడెం ప్రిన్సిపల్ చింతలపాటి వాణి,ప్రిన్సిపల్స్ సంధ్యారాణి,లలిత కుమారి,డి వెంకటేశ్వర్లు,సుష్మ తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్ బయలుదేరిన ఎం ఆర్ పి ఎస్, ఎం.ఎస్.పి అనుబంధ సంఘాల కోదాడ నియోజకవర్గ నాయకులు

కోదాడ టౌన్,నవంబర్ 01 (ప్రజా జ్యోతి):

భారత సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి బి ఆర్ గవాయిపై జరిగిన దాడిని ఖండిస్తూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు, పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ గారు పిలుపుమేరకు హైదరాబాదులో చేపట్టిన దళితుల ఆత్మగౌరవ ప్రదర్శన ర్యాలీ కార్యక్రమానికి కోదాడ పట్టణం, మండలం నుండి బయలుదేరుతున్న వాహనాలను కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి కంభంపాటి శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ పట్టణ నాయకులు గంధం పాండు గార్లు జెండా ఊపి ప్రారంభించడం జరిగినది ఈ కార్యక్రమానికి బయలుదేరిన వారు ఏపూరి రాజు మాదిగ ఎంఎస్పి జిల్లా అధికార ప్రతినిధి, గుండెపంగు రమేష్ , ఎమ్మెస్పీ రాష్ట్ర నాయకులు యలమర్తి రాము మాదిగ, ఎమ్మెస్పీ రాష్ట్ర నాయకులు కొండపల్లి ఆంజనేయులు, బెజవాడ శ్రావణ్, ఎమ్మెస్పీ రాష్ట్ర నాయకులు వడ్డేపల్లి కోటేష్, విహెచ్పిఎస్ జాతీయ నాయకులు కర్ల విజయరాజు, బచ్చలకూరి వెంకన్న, ఎమ్మార్పీఎస్ కోదాడ



మండల అధ్యక్షులు పిడమర్తి చిన్న వెంకట్రావు, ఎమ్మార్పీఎస్ మండల ఉపాధ్యక్షులు సూరవరపు వంశీ, ఎమ్మార్పీఎస్ చిలుకూరు మండల అధ్యక్షులు, మల్లెపంగు సూరి, ఎమ్మార్పీఎస్ అనంతగిరి మండల అధ్యక్షులు కొండపల్లి సూర్య ప్రకాష్, ఎమ్మెస్ పి అనంతగిరి మండల అధ్యక్షులు ఆకారపు కొండలు, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు సిద్దెల శీను, అమరారపు శీను, కొండపల్లి జాను, సోమపంగు గాంధీ, యాతాకుల రంజిత్, సోమపంగు గాంధీ, పులి తిరుపతిరావు మరియు తదితరులు వెళ్ళినారు.



# భగవంతుడు సహాయం చేసే వ్యక్తుల్లో ఉంటాడు

## ఎంఈఓ: ఉట్కూరి సుధాకర్ రెడ్డి

## 23వ నెల నిత్యావసర సరుకుల పంపిణీ చేసిన గాంధీజీ ఫౌండేషన్



**చండూరు నవంబర్ 1(ప్రజా జ్యోతి)**

రెండు సంవత్సరముల వరకు ప్రతినెల 30 మంది నిరుపేదలకు ఒక్కొక్కరికి వెయ్యి రూపాయల విలువ చేసే నిత్యావసర సరుకుల పంపిణీ చేయాలనే లక్ష్యంతో ట్రస్మా జిల్లా అధ్యక్షుడు, గాంధీజీ



విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు 2024 జనవరి ఒకటో తేదీన ప్రారంభించిన గాంధీజీ ఫౌండేషన్ "నిరుపేదలకు నిత్యావసర సరుకులు పంపిణీ" కార్యక్రమం శనివారం నాడు స్థానిక గాంధీజీ విద్యాసంస్థల యందు 23 వ నెల పంపిణీ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమమునకు ముఖ్య అతిథులుగా చండూరు ఎంఈఓ ఉట్కూరి సుధాకర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ భగవంతుడు ఎవరికీ ప్రత్యక్షంగా కనపడడని, సహాయం చేసే వ్యక్తులలోనే భగవంతుడు ఉంటాడని అన్నారు. సమాజంలో చాలామందికి డబ్బులు ఉంటాయని, దానం చేసే గుణం చాలా తక్కువ మందికి ఉంటుందని, ఏదో ఒక నెల కాకుండా 23 నెలల నుండి ప్రతి నెల ఒకటవ తేదీన 30 మందికి నిత్యవసర సరుకులు పంచడం అభినందనీయమని అన్నారు. పనిచేయడానికి శక్తి లేకుండా కుమారులు, కూతుళ్లు లేని ఒంటరి మహిళలే ఎక్కువ మంది కనబడుతున్నారన్నారు. చిన్న వయసులోనే ఇంత పెద్ద దయాగుణం కోడి శ్రీనివాసులుకు ఉండడం అభినందనీయమని అన్నారు. తల్లి గర్భం నుండి వచ్చేటప్పుడు ఏమి తీసుకునిరామని, మరణించినప్పుడు ఏమి తీసుకపోమని,ఆర్థికంగా ఉన్నవారు ఇటువంటి సమాజ సేవా కార్యక్రమాలు చేయాలని అన్నారు.గాంధీజీ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ మా ఫౌండేషన్ 23 నెలలుగా 7,00,000 రూపాయల నిత్యావసర సరుకులు పంపిణీ చేయడంతో పాటు, ప్రభుత్వ పాఠశాలలో చదివే పేద విద్యార్థులకు స్టడీ మెటీరియల్ ను, వేసవికాలంలో చలివేంద్రాన్ని, చనిపోయిన పేద కుటుంబాలకు ఆర్థిక సహాయాన్ని చేస్తూ వస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గాంధీజీ విద్యాసంస్థల డైరెక్టర్ సరికొండ వెంకన్న, ప్రిన్సిపాల్ భార్గవ్, పులిపాటి రాధిక, కందుల కృష్ణయ్య, బుషిపాక యాదగిరి, బోడ విజయ్, గోపి తదితరులు పాల్గొన్నారు.

# సొంత ఖర్చులతో రోడ్లకు మరమ్మత్తులు చేసిన రాష్ట్ర కాంగ్రెస్ నేత చలమల కృష్ణారెడ్డి



**సంస్థాన్ నారాయణపురం,**

నవంబర్ 01, (ప్రజాజ్యోతి) : వర్షాలకు చెడిపోయిన రోడ్లను సొంత ఖర్చులతో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు చలమల్ల కృష్ణారెడ్డి మరమ్మతులు చేపట్టారు. శనివారం సంస్థాన్ నారాయణపురం మండలంలోని సర్వేలు గ్రామము నుంచి అల్లం దేవి చెరువు గ్రామం వరకు డోజర్ యంత్రంతో మట్టిని చదును చేస్తూ రోడ్లను రెండు వైపులా మరమతు చేశారు. ఇటీవల కురిసిన వర్షాలకు రోడ్డుకు ఇరువైపులా మట్టి కొట్టుకుపోయి గుంతలుగా ఏర్పడింది. ఎదురుగా వాహనం వస్తే కిందికి దిగలేని పరిస్థితి ఏర్పడింది. ఈ విషయాన్ని కాంగ్రెస్ నాయకులు చలమల్ల కృష్ణారెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన చలమల కృష్ణారెడ్డి రోడ్డుకు మరమ్మతులు చేయించారు. ఇటీవలనే సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రం నుంచి మేళ్లచెరువు వరకు అక్కడి నుంచి రాచకొండ వరకు మట్టి రోడ్లను మరమత్తు చేయించి రైతులకు సహకరించారు. ఈ కార్యక్రమంలో చల్లమల్ల కృష్ణారెడ్డి యువసేన మునుగోడు నియోజకవర్గ అధ్యక్షుడు శ్రీ రామోజీ హరికుమార్, కాంగ్రెస్ నాయకులు బోయ నరసింహ పగిళ్ల శ్రీను, ఎల్లంకి నరసింహ, పగిళ్ల కృష్ణ, ఎల్లంకి జంగయ్య, నలపరాజు మహేష్, వడ్డేపల్లి రాజు, చిలుక రాజు అనిల్, బోయ అనిల్, సురిగి భాస్కర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రోడ్లను సొంత ఖర్చులతో మరమ్మతు చేయించిన కాంగ్రెస్ నేత చలమల కృష్ణారెడ్డికి వారు కృతజ్ఞతలు తెలిపారు.



# వేణుగోపాలస్వామి ఆలయంలో సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాలు



**నార్కట్ పల్లి, నవంబర్ 1 ( ప్రజా జ్యోతి ):**

మండల కేంద్రంలోని శ్రీ వారిజాల వేణుగోపాలస్వామి దేవస్థానంలో శనివారం నాడు కార్తీక ఏకాదశి సందర్భంగాసామూహిక సత్యనారాయణ స్వామి వ్రతాన్ని దేవస్థానం పూజారి కారంపూడి నరసింహచార్యులు, కారంపూడి వేణుచార్యులు ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ దోసపాటి ప్రసాదు, అమరవాది రాములు,బండారు రాంబాబు రాజ్యలక్ష్మి , యాద వెంకన్న సునీత, రాము శ్రీలత, దోసపాటి విష్ణుమూర్తి,పసునూరి శ్రీనివాస్, సామ కొండల్ రెడ్డి, రాధారపు బిక్షపతివిజయలక్ష్మి, బండారు శ్రీనివాసులు,గొర్రె వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# దేవాలయానికి మైకు బహుకరించిన సాయి

**నార్కట్ పల్లి, నవంబర్ 1 ( ప్రజా జ్యోతి ):**

మండలం లోని చిన్నారాయణ పురం గ్రామ శివారులో గుట్టపై వేసిన శ్రీ శ్రీ శంభు లింగేశ్వర స్వామి దేవస్థానానికి హౌజా కంపెనీ గారు సౌండ్ సిస్టం రెండు మైకు సెట్ నార్కట్ పల్లి కి చెందిన సాయి ఎలక్ట్రికల్ యజమాని మేడబోయిన సాయికుమార్ ధర్మపత్ని ప్రసన్న. దేవాలయ ప్రధాన పూజారి సైదాచార్యులకు శనివారం నాడు అందజేశారు. అనంతరం గ్రామ ప్రజలకు దేవస్థానం పక్షాన శాలువాతో సత్కరించి ప్రసాదాలు చేశారు. అనంతరం సైదాచార్యులు మాట్లాడుతూ కార్తీక మాసం సందర్భంగా ప్రత్యేక పూజలు ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం8 గంటల వరకు జరుగుతుందని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించాలని ఆయన అన్నారు. శివుడికి భక్తులచే ప్రతిరోజు అభిషేకాలు స్వయంగా జరిపించబడుతుందని ఆయన అన్నారు. గుట్ట పైకి రావడానికి భక్తులు రోడ్డు మార్గానికి మట్టి. సిమెంటు. ఉసిక. భక్తులు తీసుకొచ్చి దేవాలయానికి ఇవ్వడం జరుగుతుందని ఇచ్చిన భక్తులకు దేవుడు ఎప్పుడు ఆశీర్వాద%శీ% ఉంటుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# ఐకెపి కేంద్రాలు ప్రారంభం

## వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేనారెడ్డి

**చివ్వెంల నవంబర్ 01(ప్రజా జ్యోతి)**

:చివ్వెంల మండలం లోని తిమ్మాపురం,తిమ్మాపురం





(మ్యాక్స్),మోదిన్ పురం గ్రామాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేనారెడ్డి ప్రారంభించి మాట్లాడారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎటువంటి ఇబ్బందులు ఎదురుకాకుండా అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.రైతులు ధాన్యాన్ని తీసుకువచ్చేట ప్పుడు ఆరబెట్టుకొని,తీసుకురావాలని సూచించారు. ధాన్యం వర్షాలకు తడవకుండా టార్పాలిన్ కవర్లను అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమం లోకాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు ధరావత్ వీరన్న నాయక్,ఏ పి ఎం వెంకటయ్య,కాంగ్రెస్ నాయకులు కర్ణాకర్ రెడ్డి,చత్రు నాయక్, లలిత్,నిరూప రాణి,కవిత,శిరీష,ఉప్పమ్మ,జానకమ్మ,వి బి కే శారద,లాలు,సి సి సైదులు,చందు ఏ ఈ ఓలు,ఐ కే పి నిర్వాహకులు,రైతులు,నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వ్యక్తి అదృశ్యం

**చింతలపాలెం నవంబర్ 1 (ప్రజా జ్యోతి) :**

శోభనాద్రి గూడెం గ్రామానికి చెందిన మేడతి ఆంజినేయులు అనే వ్యక్తి అదృశ్యమయ్యాడు. చింతలపాలెం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం శోభనాద్రి గూడెం గ్రామానికి చెందిన మేడతి ఆంజినేయులు మూడు సంవత్సరాలుగా చింతలపాలెంలో నివాసం ఉంటున్నాడు. గత నెల 30 న కోదాడకు వెళ్తున్న అని ఇంట్లో చెప్పి వెళ్ళాడు. కానీ ఇంటికి తిరిగి రాకపోవడంతో చుట్టుపక్కల వాళ్ళను, తెలిసిన వాళ్లను, బంధువులను అడిగి తెలుసుకోగా అతని గురించి ఎటువంటి సమాచారం లభించలేదు.



ఆంజినేయులు కోసం కుటుంబ సభ్యులు గాలింపు చేపట్టిన ఫలితం కనిపించకపోవడంతో భార్య మేడతి రాజ్యలక్ష్మి ఫిర్యాదు మేరకు చింతలపాలెం హెడ్ కానిస్టేబుల్ జి. లక్ష్మయ్య కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఆచూకీ తెలిసినవారు చింతలపాలెం ఎస్సై 8712686047, కోదాడ రూరల్ సీఐ 8712686010 సమాచారం ఇవ్వాలని చింతలపాలెం పోలీసులు ఒక ప్రకటనలో తెలిపారు.

# రైతుల వెన్ను విరిచిన వాన.... నేలకోరిగిన వరి చేను....





**నిడమనూరు,నవంబర్ 01(ప్రజాజ్యోతి):**

వానాకాలం సీజన్ మొత్తాన్ని అతలాకుతలం చేస్తూ వచ్చిన వర్షాలు.. మొంథా తుఫాన్‌తో రైతుల నడ్డి విరిచాయి. గత సెప్టెంబర్ నుంచి కురుస్తున్న అకాల వర్షాలతో వరి, పత్తి పంటలు ఇప్పటికే చాలావరకు దెబ్బతింది. తుఫాన్ ప్రభావం వలన గత మూడు రోజులుగా పడుతున్న ముసురు వానలు చేతికి అందిన పత్తి, వరి పంటను ముంచెత్తుతున్నాయి. ఆకాశం మేఘావృతమై పొద్దస్తూ మానం తేలికపాటి వానజల్లులు కురిసి వ్యవసాయ రంగాన్ని కుదిపేస్తున్నాయి. చెట్టు పైన ఉన్న ప్రతి గింజలు నేలరాలి మట్టిలో కలిసిపోయి రైతులు కన్నీటి పర్యంతమవుతున్నారు. తుఫాను ధాటికి లక్షలాది రూపాయలు పెట్టుబడులు కోల్పోయామని ఆవేదన వ్యక్తం చేశారు. మరో రెండు రోజులపాటు తుఫాను ప్రభావం వలన జిల్లాలో భారీ వర్షాలు పడే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరికలు జారీ చేసి రైతులను అప్రమత్తం చేసింది. అధిక వర్షపాతం నమోదైతే మొదటిసారి పండిన మొగ్గ పత్తి గింజలు నేల పాలయ్యే అవకాశం ఉందని పత్తి రైతులు ఆందోళన చెందుతున్నారు. చిన్నపాటి వానలకు కలుపు మొక్కలు ఏపుగా పెరిగి చేలు తెగుళ్ల బారిన పడుతున్నాయి. నేలలు బురద మాయమై పత్తి చెట్లు నేల కొరుగుతున్నాయి.సాగు ఆరంభ దశ నుండి తరచూ తుఫానులు, రుతుపవనాల ప్రభావంతో వర్షాలు పడి ముందు ఎన్నడూ లేని విధంగా రైతులు కష్టాలు ఎదుర్కొంటున్నారన్నారు. కొంతమంది రైతులు తీసిన పత్తిని తేమను తగ్గించుటకు ఆరుబయట ఆరబోసి రక్షణ చర్యలు చేపట్టారు. గత్యంతరం లేని పరిస్థితిలో కొంతమంది రైతులు క్వింటాలుకు రూ.5500 లకు దళారులకు అమ్ముకుని నష్టపోతున్నారు. తక్షణమే అమ్ముకొనుటకు కాటన్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కొనుగోలు కేంద్రాలను అందుబాటులో ఏర్పాటు చేయలేదని రైతులు వాపోతున్నారు. మరోవైపు కోసిన వరి ధాన్యాన్ని కొనుగోలు సెంటర్లకు తరలించి కష్టాల పాలవుతున్నారు. కేంద్రాల వద్ద కుప్పలుగా పోసి పాలిథిన్ కవర్లు కప్పినప్పటికీ వర్షపు నీటితో భూమి పదను వచ్చి గింజలు మొలకెత్తుతున్నాయి. సగానికి పైగా కోతలు మిగిలి ఉన్నాయి. జిల్లా అధికారుల హెచ్చరికలతో కోతలు అర్ధాంతరంగా ఆగిపోయాయి. చేన్లు నేలకొరిగి గింజలు మొలకెత్తి నష్టం జరుగుతుంది. కష్టాల నుండి గట్టి ఎక్కిచ్చుటకు తడిసిన పత్తిని, వరి ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేసి ఆదుకోవాలని రైతులకు విజ్ఞప్తి చేశారు.

# ఉపాధి హామీ అధికారులు పారదర్శకంగా పనిచేయాలి. ఏ పిడి శిరీష




**నాగారం నవంబర్ 01ప్రజా జ్యోతి.**

మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకంలో పనిచేసే ఫీల్డ్ అసిస్టెంట్లు టెక్నికల్ అసిస్టెంట్లు అధికారులు పారదర్శకంగా పనిచేయాలని సూర్యాపేట అడిషనల్ పీడీ శిరీష అన్నారు. శనివారం మండల పరిధిలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఉపాధి హామీ సామాజిక తనిఖీ ప్రజావేదిక కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ గ్రామాలలో పంచాయతీ కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్లు సమన్వయంతో పని చేయాలని అన్నారు. దేశం లో పేదరిక నిర్మూలనకోసం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉపాధి హామీ పథకంలో అవినీతికి పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. సామాజిక తనిఖీలలో పలువురు ఫీల్డ్ అసిస్టెంట్లు అవకతవకలకు పాల్పడినట్లు తేలడం ఆమె మండిపడ్డారు.రికార్డ్ లు సక్రమంగా లేకపోవడం బిల్లులు చెల్లింపుల లో అక్రమాలకు పాల్పడిన ఫీల్డ్ అసిస్టెంట్ లకు పంచాయతీ కార్యదర్శి జరిమానా విధించారు.పని లో పురోగతి సాధించాక పోతే వేటు తప్పదు అని అన్నారు. క్యాటిల్ షెడ్ల నిర్మాణం చేపట్టక ముందే బిల్లులు మంజూరు చేసిన ఫీల్డ్ అసిస్టెంట్లను రికవరీ చేయాలని ఆదేశించారు. గ్రామాలలో పరిశుద్ధంపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. మొక్కల పెంపకాలలో తగు జాగ్రత్తలు తీసుకొని మొక్కల సంరక్షణకు కాపాలధారులను ఎంపిక చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ విజిలెన్స్ మేనేజర్ ఆశ అంబుడ్స్ మెన్ లచ్చి రామ్ నాయక్ జూనియర్ క్వాలిటీ కంట్రోలర్ రామకృష్ణ ఎంపీడీవో బీమ్ సింగ్ ఏ పి ఓ రవి ఎస్ఆర్పి మన్నె సాయిలు సామాజిక తనిఖీ సిబ్బంది పంచాయతీ కార్యదర్శులు ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

# నరసింహా స్వామి దేవాలయంలో అన్నదాన కార్యక్రమం

**గరిడేపల్లి,నవంబర్ 01(ప్రజా జ్యోతి):**

శ్రీ లక్ష్మి నరసింహా స్వామి దేవాలయంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గరిడేపల్లి శ్రీ లక్ష్మీ నరసింహా స్వామి కళ్యాణం సందర్భంగా భక్తులు మేకపోతుల వెంకటేశ్వర్లు సరిత దంపతులు,కన్య స్వామి తేజ గౌడ్, గోపి వినోద దంపతులు శనివారం నరసింహా,అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.దేవాలయంలో అభిషేకములు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఉచిత అన్నదాన కార్యక్రమాన్ని భక్తులు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి కొంపల్లి కృష్ణశాస్త్రి గురుస్వాములు,పూజారులు,భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# విశ్వజనని సేవా రత్న అవార్డు అందుకున్న జర్నలిస్ట్ తంగెళ్ళపల్లి లక్ష్మణ్

**కోదాడ టౌన్,నవంబర్ 01 (ప్రజా జ్యోతి):**



హైదరాబాదులోని పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయంలోని విశ్వజనని ఫౌండేషన్ మూడవ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా తెలుగు రాష్ట్రాల నలు మూలల నుండి వివిధ రంగాలలో స్వచ్ఛంద సేవలు అందించే వారిని గుర్తించి, విశ్వజనని ఫౌండేషన్ ఫౌండర్ మరియు చైర్మన్ బొగ్గారపు బ్రహ్మానందం అవార్డులను ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో భాగంగా... కోదాడకు చెందిన సీనియర్ జర్నలిస్టు మరియు సమాచార హక్కు సాధన సమితి సూర్యాపేట జిల్లా అధ్యక్షులు తంగెళ్ళపల్లి లక్ష్మణ్ విశ్వజనని సేవారత్న అవార్డును ప్రముఖ రాజకీయ నాయకులు, సినీ నటుల చేతుల మీదుగా అందుకున్నారు.అవార్డు అందుకున్న అనంతరం లక్ష్మణ్... మాట్లాడుతూ, సమాజంలో సేవలు చేసే వారిని గుర్తించి, అవార్డు రూపంలో ప్రోత్సహించడం వారి సేవలను మరింత ముందుకు తీసుకెళ్లేందుకు ప్రోత్సహకంగా ఉంటుందని, ఈ గుర్తింపు తమపై మరింత బాధ్యతను పెంచుతుందని అన్నారు. బొగ్గారపు బ్రహ్మానందం కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ అవార్డు సందర్భంగా లక్ష్మణ్ కు పలువురు నాయకులు, స్వచ్ఛంద సేవా సంస్థల సభ్యులు అభినందనలు తెలిపారు.

# ఏఐటీయూసీ ఆధ్వర్యంలో జండావిష్కరణలు.



**రాజాపేట, నవంబరు 1 (ప్రజా జ్యోతి )**

రాజపేట మండలంలో అన్ని గ్రామాలలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఏఐటియుసి 106వ, ఆవిర్భావ దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. ఏఐటిసి జండా విష్కరించారు. ఈ సందర్భంగా ఏఐటిసి మండల కార్యదర్శి మూలపోచయ్య సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు చిగురు లింగం ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బాగుపట వెంకటయ్య,సిపిఐ పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి మూల హరినాథ్, నంద మల్లేశం, కట్ట మల్లేశం, పుట్ట గణేష్, ఆకుల బాల నరసయ్య, పండుగ పెద్దలు, దయ్యాల సిద్దులు, ఎడ్ల ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# రైతుల పట్ల చిత్తశుద్ధి లేని ప్రభుత్వం

## తుఫాను కు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించాలి

## – బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి

## నేలకొరిగిన పొలాల పరిశీలన

**మిర్యాలగూడ, నవంబర్ 01,( ప్రజాజ్యోతి ):**

రాష్ట్రంలోని రైతుల పట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు చింతరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మిర్యాలగూడ మండలం గూడూరు గ్రామంలో శనివారం తుఫాన్ కారణంగా నేలకొరిగిన వరి పంట పొలాలను పార్టీ శ్రేణులతో కలిసి పరిశీలించారు. రైతులను కలిసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ముందుగా వ్యవసాయ, రెవెన్యూ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో



గ్రామాల్లో పర్యటించి పంట నష్టం అంచనా వేయాలన్నారు. రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు నష్టపరహారం ఎకరాకు పదివేల రూపాయలు ఇస్తున్నట్లు ప్రకటించినప్పటికీ, సంబంధిత శాఖల అధికారులు పంట నష్టం అంచనా వేయడం లేదంటే నష్టపరిహారం అందించే ఆలోచన ప్రభుత్వానికి లేదనేది స్పష్టమవుతుందన్నారు. వేల రూపాయల పెట్టుబడులు పెట్టి సాగు చేసిన పంటలు చేతికొచ్చిన దశలో నేలమట్టం కావడంతో రైతులు తీవ్ర ఆవేదనలో ఉన్నారన్నారు. అధికార పార్టీ ప్రజాప్రతినిధులు, అధికారులు కనీసం రైతులనుపరామర్శించకపోవడం,పంట నష్టం అంచనా వేయకపోవడం వంటి చర్యలు ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనం అన్నారు. ముఖ్యంగా యాసంగి ధాన్యానికి సంబంధించిన బోనస్ డబ్బులనే ప్రభుత్వం ఇప్పటివరకు చెల్లించలేదని, ఇక తుఫాను నష్టం ఎప్పుడు అందిస్తారోనని,రైతుల పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని ఎద్దేవా చేశారు. అంతేకాకుండా జిల్లాలోని రైస్ మిల్లర్లు సిండికేట్ గా మారకుండా రైతుల ఆవేదనను అర్థం చేసుకొని మద్దతు ధర చెల్లించి ఎలాంటి కొర్రీలు లేకుండా కొనుగోలు చేయాలని కోరారు. ఇప్పటికైనా ప్రభుత్వం రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.తక్షణమే అధికారులు పంట నష్టాన్ని అంచనా వేసి నష్టపరిహారం కింద ఎకరాకు 30 వేల రూపాయలు అందించాలని డిమాండ్ చేశారు. ఆయన వెంట నాయకులు బి ఆర్ కే ప్రసాద్, రవీందర్ నాయక్ తదితరులు ఉన్నారు.

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి... ఎస్సై అనిల్ కుమార్

**రాజాపేట, నవంబరు 1, (ప్రజా జ్యోతి)**



రాజాపేట మండలం జిల్లా సరిహద్దులో ఉన్న కారణంగా దొంగతనాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉన్నదని ఎస్సై అనిల్ కుమార్ అన్నారు. శనివారం రాజపేటలో మాట్లాడారు. బావుల దగ్గర , మేకలు, గోర్లు, ఆవులు, ఏ ఇతర విలువైన వస్తువులు ఉన్నా యజమానులు అక్కడే పడుకోవాలి లేదా సీసీ కెమెరా ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఎవరైనా కొత్త వ్యక్తులు గ్రామాల్లో వస్తువులు అమ్మడానికి కొనడానికి వేస్తే వారి ఆదార్ కార్డ్ , వాహనం యొక్క డాక్యుమెంట్, వాహనము ఫోటోను, వ్యక్తి ఫోటోను తీసి గ్రూప్ లో పెట్టాలన్నారు.ఊరు చివర ఊరి బయట ఎవరైనా అపరిచితులు ఎక్కువ సేపు గడిపిన వారి వివరాలు సమాచారం ఇవ్వాలని కోరారు.

# రాజాపేట పొట్టి మర్రి అరుణాచల వైన్స్ పక్కన పర్మిట్ రూం

## బార్లను తలపిస్తున్న పర్మిట్ రూములు

రాజాపేట, నవంబర్ 1, (ప్రజా జ్యోతి) రాజపేట మండలంలోని పొట్టిమర్రి వైన్స్ యాజమాన్యం నిబంధనలు తుంగలో తొక్కుతూ ఎక్సైజ్ అధికారుల పూర్తి అండతో తమ ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తున్నారు. ధనార్జన ధ్యేయంగా కొనసాగుతున్నారు. పక్కన వున్న పర్మిట్ రూంలు పేరుకే కానీ బార్ల తలపిస్తున్నాయి. రఘునాథ్ పూర్ పరిధిలోని పొట్టిమర్రి చౌరస్తా వద్ద ఉన్న అరుణాచల వైన్స్ పక్కనే ఏర్పాటుచేసిన పర్మిట్ రూం నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్నారు. విశాలమైన ఆవరణలో కుర్చీలు, టేబులు ఏర్పాటుతోపాటు సకల సౌకర్యాలు కల్పిస్తున్నారు. ప్రత్యేకమైన పొయ్యిలను ఏర్పాటు చేసి ఇష్టం వచ్చిన ఆహారాన్ని తయారు చేస్తూ మందుబాబుల జేబుకు మరింత చిల్లులు పెడుతున్నారు. మందు బాబులు రోడ్లపై వాహనాలు నిలిపి గంటల తరబడి పర్మిట్ రూంలో కూర్చోవడంతో రోడ్డున వెళ్లే ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారు. అదేవిధంగా వైన్స్ చుట్టూ దాబాలలో సైతం మందు బాబులకు అడ్డగా మారింది. విచ్చలవిడిగా సెట్టింగులు కొనసాగుతున్న ఎక్సైజ్ అధికారులు మామూళ్ల మత్తులో పట్టించుకోని పాపాన పోవడం లేదని మండల ప్రజల ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు. ఈ విషయంపై సంబంధిత ఎక్సైజ్ అధికారిని వివరణ కోరే ప్రయత్నం చేయగా స్పందించలేదు.



# నేను దేశ ద్రోహినా?..

**హైదరాబాద్,**

తనపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై మాజీ క్రికెటర్, మంత్రి అజారుద్దీన్ స్పందించారు. శనివారం మంత్రి మాట్లాడుతూ.. కిషన్ రెడ్డికి క్రికెట్ గురించి ఏం తెలుసని ప్రశ్నించారు. కిషన్ రెడ్డికి బ్యాట్ పట్టుకోవడం కూడా రాదంటూ వ్యాఖ్యలు చేశారు. తనను విమర్శించే వాళ్లకి సమాధానం చెప్పి తన స్థాయి తగ్గించుకోలేనని చెప్పుకొచ్చారు. తనపై వచ్చిన ఆరోపణలపై కోర్టు క్లీన్ చిట్ ఇచ్చిందని గుర్తుచేశారు. దేశ గొప్పతనాన్ని ప్రపంపచానికి చాటిన తాను దేశ ద్రోహినా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. జూబ్లీహిల్స్ ఎన్నికల కోసమే బీజేపీ తనను టార్గెట్ చేసిందని ఆరోపించారు. మంత్రిగా జూబ్లీహిల్స్ లో అడుగుపెట్టిన తనను ప్రజలు ఆదరించారని.. ఇందుకు ప్రతీ ఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేశారు. విమర్శించిన వాళ్ళకి సమాధా నం చెప్పదల్చుకోలేదని మంత్రి అజారుద్దీన్ స్పష్టం చేశారు. కాగా.. అజారుద్దీన్‌పై కేంద్రమంత్రి కిషన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేసిన విషయం తెలిసిందే.